ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 188

శనివారం 11 జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు

టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం
మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యం



07



06

## రాజకీయాల్లో డబ్బుల ప్రమేయం ఎల్లవేళలా పనిచేయదు

నిఖిల్ కామత్ ప్రశ్నలకు మోడీ సందేశాత్మక సమాధానం



06

## విశాఖ వందేభారత్‌కు అదనంగా నాలుగు కోచ్‌లు

సంక్రాంతి రద్దీ దృష్ట్యా రైల్వేశాఖ నిర్ణయం



06

## నెక్నాంపూర్ చెరువులో ఆక్రమణల కూల్చివేత

అక్రమ కట్టడాలను కూల్చేసిన హైడ్రా

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

### ఫార్ములా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు

700 కోట్లు ఎక్కడ లాభాలు వచ్చాయో కేటీఆర్ చెప్పగలడా

కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



**కరీంనగర్, రోమింగ్‌న్యూస్:** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన

మిగతా 2 లో

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు

హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి విచారణ

నిధుల విడుదలకు అనుమతులపై ప్రశ్నలు



**హైదరాబాద్,రోమింగ్‌న్యూస్:** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏసీబీ విచారణ కొనసాగింది. శుక్రవారం దాదాపు 6 గంటలుగా బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులను

మిగతా 2 లో





## 26 నుంచి రైతుభరోసా

సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా

- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్, రోమింగ్‌న్యూస్:** ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన

మిగతా 2 లో


## ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు

ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాల కల్పన

- ఆదివాసీల మాతృభాషలో విద్యకు అధ్యయనం
- ఆదివాసీలపై ఉద్యమ కేసులు తొలగించేందుకు చర్యలు
- ఆదివాసీ సంఘాల నేతలతో సమావేశంలో సీఎం నిర్ణయం

### సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై

## హైకోర్టు అసంతృప్తి



- ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ఆదేశం
- గేమ్‌ఛేంజర్‌కు ప్రత్యేక అనుమతులపై విచారణ
- 24కు వాయిదా

**హైదరాబాద్,రోమింగ్‌న్యూస్:** గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి

మిగతా 2 లో

## అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా?

ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా ప్రత్యేక పరిమితులా

గేమ్‌ఛేంజర్ టిక్కెట్ ధరల పెంపు, షోలపై హరీష్ రావు విమర్శలు



02



## ఉత్తర ద్వార దర్శనం నుంచి భక్తులను కరుణించిన శ్రీలక్ష్మీనరసింహుడు

- గరుడవాహనంపై లక్ష్మీనరసింహస్వామి అవతారంలో ఉత్తర ద్వారా దర్శనం
- ఉదయం 5:28 నుండి 7:30 గంటల వరకు వైకుంఠ ద్వారదర్శనమిచ్చిన నారసింహుడు
- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు



03

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల ప్రకటన

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి
- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య
- మరో అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిల పేర్లు వెల్లడి

**హైదరాబాద్, రోమింగ్‌న్యూస్:** తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ

మిగతా 2 లో



## పిల్లల పరేడ్‌తో సీఎం సోదరుడికి స్వాగతం

వైరల్‌గా మారిన వీడియో... నెటిజన్ల ఆగ్రహం

05

## తెలంగాణకు ఎంత మంది సీఎంలు...?

ట్వీటర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్‌కు సెటైర్లు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
11 జనవరి
2025




# 26 నుంచి రైతుభరోసా



మొదటి పేజీ తరువాయి

చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు



హైదరాబాద్,జనవరి 10 : ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొమురం భీమ్ వర్ధంతి, జయంతులను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం చెప్పారు. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. ఆదివాసీల మాతృభాషలో విద్యను అందించే అంశాన్ని అధ్యయనం చేయండని అధికారులకు తెలిపారు. ఆదివాసీ సంఘాలు, ప్రజాప్రతినిధుల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆదివాసీ సమస్యలను ఆదివాసీ సంఘాల నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదివాసీల విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం

చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో రోడ్డు రవాణా, సాగు, తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎంకు విన్నవించారు. అంతేకాకుండా.. ఐటీడీఏలను బలోపేతం చేయాలని ఆదీవాసీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా.. ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పుడు మొట్టమొదటి సభ ఇంద్రవెల్లిలోనే పెట్టామని అన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని చర్చించుకున్నామని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పూర్తి చేసుకున్నాం.. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా.. ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించి పెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్‌ను క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోండని చెప్పారు. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి రిపోర్టు అందించాలి.. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి రిపోర్ట్ అందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి.. స్పెషల్ డ్రైవ్ గా తీసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ శాంతికుమారి, మంత్రి సీతక్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు

మొదటి పేజీ తరువాయి

పరిశీలించిన ఏసీబీ అధికారులు వాటిని బీఎన్ఎల్ రెడ్డి ముందు ఉంచి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. హెచ్ఎండీఏ బోర్డు ఖాతా నుంచి ఎఫ్ఈవోకు రూ.55 కోట్లు రిలీజ్ చేయడంలో బీఎల్ఎన్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. ఈ మేరకు నేడు విచారణ చేపట్టింది. అయితే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేసినట్లు విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను ప్రొసీడింగ్స్ అన్ని పూర్తి చేశానని రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో తన సొంత ప్రయోజనాలు ఏమీ లేవని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. ఒకవైపు మంత్రి కేటీఆర్.. మరోవైపు పైఅధికారి ఒత్తిడి వల్లే రూ.55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసినట్లు బీఎల్ఎల్ రెడ్డి విచారణలో చెప్పారు. నగదు బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తెలుసని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అయినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఏసీబీ అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈడీ అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని, ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల ప్రకటన

మొదటి పేజీ తరువాయి

చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది. నిజామాబాద్ -అదిలాబాద్- కరీంనగర్- మెదక్-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య పేరును ప్రకటించింది. అలాగే వరంగల్- ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిని కాషాయం పార్టీ ప్రకటించింది. అన్ని ప్రధాన పార్టీల కంటే ముందే తమ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ.. ప్రచారంలోనూ దూకుడు పెంచేలా కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ప్రస్తుతం ఫోకస్ పెట్టింది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి ప్రజల దృష్టిని ఆకర్షించేలా చేస్తోంది. ఈ మూడు స్థానాలను సైతం కైవసం చేసుకునే దిశగా పావులు కదుపుతోంది.

## సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తి

మొదటి పేజీ తరువాయి

ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇకపై బెన్‌ఫిట్‌షోల కు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను శుక్రవారానికి వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 24కు హైకోర్టు వాయిదా వేసింది.

## అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా?

హైదరాబాద్,జనవరి 10 : గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వడంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందన్నారు. ఇదే అంశంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన హరీష్ రావు.. 'ఒక మహిళ మృతి చెందారు. ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రెడ్డి.. రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు' అంటూ విమర్శలు గుప్పించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా? అని హరీష్ రావు ప్రకటించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్‌కి అనుమతి ఇవ్వడం సభను అవమానించడమేనని అన్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని హరీష్ రావు ప్రకటించారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ది చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రకటించారు.'గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు. మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్ తీసుకున్నారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి' అని హరీష్ రావు ప్రశ్నించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
11 జనవరి
2025



# ఉత్తర ద్వార దర్శనం నుంచి భక్తులను కరుణించిన శ్రీలక్ష్మీనరసింహుడు

- గరుడవాహనంపై లక్ష్మీనరసింహస్వామి అవతారంలో ఉత్తర ద్వారా దర్శనం
- ఉదయం 5:28 నుండి 7:30 గంటల వరకు వైకుంఠ ద్వారదర్శనమిచ్చిన నారసింహుడు
- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సహా పాతగుట్ట క్షేత్రంలో శుక్రవారం స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు. మేళ తాళాలు, సన్నాయి వాయిద్యాల హోరులో వేదపండితుల మంత్రోచ్చారణలు, పారాయణీకులు వేదపారాయణాలు పఠిస్తుండగా.. పాంచరాత్ర ఆగమ శాస్త్రం పద్ధతిలో అర్చకులు వైకుంఠ ఏకాదశి వేడుకను నయనానందకరంగా నిర్వహించారు. ఉదయం 5:28 నుండి 7:30 గంటల వరకు స్వామివారు ఉత్తర ద్వారం నుండి భక్తులకు దర్శనమిచ్చారు. సరిగ్గా ఉదయం 5:28 గంటలకు యాదగిరీశుడిని లక్ష్మీనరసింహస్వామి అలంకారంలో గరుడ వాహనంపై ఉత్తర రాజగోపుర ద్వారం గుండా బయటకు తీసుకువచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక వేదికపై స్వామివారిని అధిష్టింపజేసి ఉదయం 7:30 గంటల వరకు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అనంతరం లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆలయ మాడవీధుల్లో విహరింపజేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఆలయ తిరువీధుల్లో ఊరేగుతూ దర్శనమిచ్చిన స్వామివారు భక్తులను కనువిందు చేశారు. వైకుంఠ ఏకాదశి కావడంతో.. స్వామివారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక భక్తులతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో.. ఉత్తర రాజగోపుర ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు.. స్వామివారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న అనంతరం.. ఉత్తర రాజగోపురం గుండా ఆలయంలోకి వెళ్లి గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని తరించారు.

### ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్న ప్రముఖులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా నారసింహుడి ఉత్తర ద్వార దర్శనం కోసం పలువురు ప్రముఖులు తరలివచ్చారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్ వారి వారి ఫ్యామిలీలతో కలిసి స్వామివారిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించి వేదాశీర్వచనం చేయగా.. ఆలయ ఈవో భాస్కర్ రావు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు. అంతకుముందు దేవస్థాన నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు.















ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
11 జనవరి
2025





# ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా.. లేకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.?

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సవాల్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నానని నాపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా... ఒకవేళ నిరూపించలేకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సవాల్ విసిరారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం దాతరుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విలేకరులు లేవనెత్తిన ప్రశ్నలకు బదులిస్తూ గొంగిడి సునీతపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆమె ఆరోపిస్తున్నట్లుగా.. కొలనుపాక ల్యాండ్ ఇష్యూకు సంబంధించి 154 డాక్యుమెంట్లలో తన పేరు గానీ, తన అనుచరుల పేరుగానీ ఉన్నట్లు నిరూపిస్తే తక్షణమే ఎమ్మెల్యే పదవికి రిజైన్ చేస్తానని స్పష్టం చేశారు. బీసీ ఎమ్మెల్యేను కాబట్టే, బట్ట కాల్చి మీద వేస్తూ నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గొంగిడి సునీతను ఆలేరు ప్రజలు చిత్తుగా ఓడగొట్టడంతో.. ఎమ్మెల్యే పదవి పోయిందనే బాధలో ఆమె మతి భ్రమించి పస లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఏడాది కాలంగా ఆలేరు నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులు చూసి.. స్వయంగా ప్రజలే తనను 'బీర్ల అయిలయ్య' బదులు 'నీళ్ల అయిలయ్య' అనే పేరుతో పిలుస్తున్నారని, దీనిని చూసిన గొంగిడి సునీత.. ఓర్వలేక మతిస్థిమితం కోల్పోయినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే విచారణ ఎదుర్కొంటున్నాడని, అదే విషయాన్ని తాను ప్రెస్ మీట్ లో మాట్లాడితే.. దానికి కౌంటర్ గా తెలంగాణ భవన్ లో సునీత ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ బురద జల్లే పనికి పూనుకున్నారని మండిపడ్డారు. దమ్ముంటే పది రోజుల్లో తనపై చేసిన ఆరోపణలను ఆధారాలతో సహా నిరూపించాలని డిమాండ్ చేశారు. గొంగిడి సునీత వద్ద నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే తన సవాల్ ను స్వీకరించి బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. అభివృద్ధే తప్ప అవినీతికి పాల్పడనన్న ఆయన.. మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న గొంగిడి సునీత ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకో, రెఫర్ చేస్తా అని ఎద్దేవా చేశారు. గొంగిడి సునీతకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని, లేకపోతే రాజకీయ సన్యాసం పుచ్చుకోవాలని హితవు పలికారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్న ఆయన.. నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలే మరోసారి తగిన రీతిలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అనంతరం మైలారుగూడెం, చొల్లేరు, చిన్నకందుకూరు, వంగపల్లి, మాసాయిపేట గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, యాదగిరిగుట్ట మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తిని రాజు గౌడ్, మండల నాయకులు హేమేందర్ గౌడ్, హరీష్, టౌన్ అధ్యక్షుడు బందారపు బిక్షపతి తదితరులు ఉన్నారు.

# యాదగిరీశుడి బంగారు తాపడానికి వెల్లువగా విరాళాలు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యవిమాన గోపురానికి ఏర్పాటు చేసే బంగారు తాపడం కోసం భక్తుల నుండి విరాళాలు వెల్లువగా వస్తున్నాయి. ఇందులో భాగంగా.. శుక్రవారం యాదగిరి దేవస్థాన పెన్షనర్స్ యూనియన్ తరఫున రూ.1,01,116 విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన పిన్నపురెడ్డి లక్ష్మీమోహన్ రెడ్డి అనే భక్తురాలు స్వర్ణతాపడానికి రూ.1.05 లక్షల క్యాష్ ను విరాళం ఇచ్చారు. విరాళాలకు సంబంధించిన చెక్కు, నగదును ఆలయ ఈవో భాస్కర్ రావు చేతుల మీదుగా ఆలయానికి సమర్పించారు. అనంతరం దాతలు గర్భగుడిలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# నష్టాల్లో ఉన్న 'డీసీసీబీ'ని లాభాల్లోకి తెచ్చాం

## ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: తాను బాధ్యతలు చేపట్టకముందు రూ.2 కోట్ల లాస్ లో ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లా 'డీసీసీబీ'ని.. తాను బాధ్యతల నుంచి తప్పుకునే సమయానికల్లా రూ.104 కోట్ల ప్రాఫిట్ లోకి తెచ్చానని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, వంగపల్లి పీఏసీఎస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలోని రైతువేదికలో నిర్వహించిన 'పీఏసీఎస్ మహాజన సభ' కార్యక్రమంలో డైరెక్టర్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాలుగున్నరేళ్లలోనే నష్టాల్లో ఉన్న డీసీసీబీని లాభాల్లోకి తెచ్చి.. లాభాల్లో రాష్ట్రంలో రెండో ప్లేస్ లో నల్గొండ డీసీసీబీని నిలిపామని గుర్తుచేశారు. తన హయాంలో రైతులకు షార్ట్ టర్మ్ లోన్లు, లాంగ్ టర్మ్ లోన్లతో పాటు ఎడ్యుకేషన్ లోన్లను కూడా మంజూరు చేశామన్నారు. రైతులు తీసుకున్న రుణాలను వడ్డీతో కలిపి సకాలంలో చెల్లించడం వల్లే డీసీసీబీ లాభాల్లోకి వచ్చిందన్నారు. రైతుల సహకారం వల్లే ఇది సాధ్యమైందన్న ఆయన.. రైతులకు ఎంత సేవ చేసినా తక్కువేనన్నారు. ఇక ఆలేరు నియోజకవర్గంలో రైతులకు మరింత ఎక్కువ సంఖ్యలో రుణాలు ఇవ్వాలనే సంకల్పంతో.. ఆత్మకూరు, రాజాపేటలో నూతనంగా పీఏసీఎస్ లను ఏర్పాటు చేశామన్నారు. చీకటిమామిడిలో కూడా త్వరలో పీఏసీఎస్ అందుబాటులోకి రాబోతుందని చెప్పారు. కొత్తగా ఏర్పడిన డీసీసీబీ నూతన పాలకవర్గం కూడా డీసీసీబీ లాభాల బాటలో నడవడానికి కృషి చేయాలని కోరారు. రైతుల అండదండలతోనే 35 ఏళ్ల నుండి కంటిన్యూగా వంగపల్లి పీఏసీఎస్ చైర్మన్ గా కొనసాగుతున్నానని, జీవితాంతం వారికి రుణపడి ఉంటానన్నారు. రైతుల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమన్న ఆయన.. ఇందుకోసం చిత్తశుద్ధితో పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, డీసీసీబీ యాదగిరిగుట్ట బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అనురాధ, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బొమ్మలరామారం పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సయ్య, తుర్కపల్లి పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మల్లేష్, వంగపల్లి పీఏసీఎస్ డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

# మండల బిజెపి అధ్యక్షునిగా బుడిగే సైదులు



నకిరేకల్ : నకిరేకల్ మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా చందంపల్లి గ్రామానికి చెందిన బుడిగ సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయడంతో పాటు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ తన వంతు బాధ్యత నిర్వర్తిస్తానని తెలిపారు తన ఎన్నికకు సహకరించిన 30 మంది బూత్ అధ్యక్షులకు తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# యూట్యూబర్ ఫన్‌బకెట్ భార్గవ్‌కు 20 ఏళ్ల జైలు

## విశాఖ పోక్సో కోర్టు సంచలన తీర్పు

విశాఖపట్నం,జనవరి10 : విశాఖపట్నం ప్రత్యేక పోక్సో కోర్టు సంచలనాత్మక తీర్పు వెలువరించింది. టిక్‌టాక్, యూట్యూబ్ ద్వారా ప్రాచుర్యం పొందిన యువకుడు 'ఫన్ బకెట్' భార్గవ్‌కు 20ఏళ్ల జైలు శిక్ష విధించింది. 14 ఏళ్ల బాలికపై లైంగిక దాడి చేశాడన్న ఆరోపణలతో భార్గవ్ అరెస్టయిన సంగతి తెలిసిందే. కేసు వివరాల ప్రకారం.. నిందితుడు బాధిత బాలికతో టిక్‌టాక్ వీడియోలు చేస్తూ, ఆమెను బెదిరించి, పదేపదే లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ అమానుష చర్య కారణంగా బాలిక గర్భం దాల్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. విశాఖ నగర మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీ డాక్టర్ జి.ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించారు. ఛార్జ్‌షీట్‌తో పాటు, సాక్ష్యాలను కోర్టులో సమర్పించారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాలను పరిశీలించిన విశాఖపట్నం ప్రత్యేక పోక్సో న్యాయస్థానం నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షను విధించడంతో పాటు, బాధిత బాలికకు నష్టపరిహారంగా రూ.4 లక్షలు చెల్లించాలంటూ ఆదేశించింది.

# లోటస్ ల్యాప్‌లో కనువిందు చేసిన సంక్రాంతి వేడుకలు

## కార్యక్రమాల్లో పాల్గొన్న చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి






దిల్సుఖ్నగర్, రోమింగ్ న్యూస్: దిల్సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ డాక్టర్ లయన్ విద్యారత్న కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన తన సందేశంలో విద్యార్థుల ఆరోగ్యం, విజయం, సాంస్కృతిక విలువలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని మరియు వారి ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే పాఠశాల లక్ష్యమని చెప్పారు. భోగి వేడుకలలో భాగంగా చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించడం జరిగింది. ఈ ఆనవాయితీ పిల్లలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలిగిస్తుందని పెద్దలు విశ్వసిస్తారు. భోగిమంటలను వేసి పాత చెడులను దూరం చేసి కొత్త శుభాలను ఆహ్వానించే విధంగా సంక్రాంతి ఉత్సవం ప్రారంభమైంది. విద్యార్థులు అందమైన రంగవల్లులను తీర్చిదిద్ది పాఠశాల ఆవరణను మరింత ఆకర్షణీయంగా మార్చారు. రంగురంగుల గాలిపటాలను ఆకాశంలో ఎగురవేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను దేవాలయానికి తీసుకెళ్లి శ్రీ వేంకటేశ్వరుని ఉత్తరముఖ దర్శనం చేయించారు, ఇది వారి ఆధ్యాత్మిక అభివృద్ధికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, "పాఠశాలలో విద్యతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడమే మా లక్ష్యం. రాబోయే తరానికి మన విద్యార్థులు ఉత్తమ పౌరులుగా మారాలని, వారి కాళ్లమీద నిలబడి, పదుగురికి ఆదర్శంగా నిలుస్తూ, ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నాం. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని వెలికితీయడం మా ప్రధాన బాధ్యత" అని చెప్పారు. సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు రంగురంగుల సీతాకోకచిలుకల్లా ముస్తాబై వచ్చి పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపేశారు. రంగవల్లుల పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవి గారు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని వేడుకలను మరింత శోభాయమానం చేశారు. లోటస్ ల్యాప్ పబ్లిక్ పాఠశాలలో విద్యతో పాటు మన సాంస్కృతిక, సంప్రదాయ విలువలను నేర్పించడమే లక్ష్యం. ఈ విధంగా విద్యార్థులను దేశాభిమానులతో కూడిన సంస్కారవంతులుగా తీర్చిదిద్దే దిశగా పాఠశాల ముందుకు సాగుతోంది.

# కరాటే, కుంగ్ ఫూతో మహిళలు తమను తాము కాపాడుకోవచ్చు

## బీజేపీ యువ మోర్చా జిల్లా కోశాధికారి ఎరుకల చైతన్య గౌడ్



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: కరాటే, కుంగ్ ఫూ వంటి విద్యను నేర్చుకోవడం వల్ల మహిళలు, బాలికలు తమను తామే రక్షించుకోవచ్చని బీజేపీ యువ మోర్చా జిల్లా కోశాధికారి ఎరుకల చైతన్య గౌడ్ తెలిపారు. బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా.. శుక్రవారం యాదగిరిగుట్టలోని యాదగిరిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు కరాటే, కుంగ్ ఫూ విద్యను ప్రదర్శించారు. చేతులు, తలతో పెంకులు పగులకొట్టడం, కర్రసాము, నాంచాక్ మొదలైన విన్యాసాలు ప్రదర్శించి బాలికలకు మెలకువలు నేర్పారు. ఈ సందర్భంగా బీజేపీ యువ మోర్చా జిల్లా కోశాధికారి ఎరుకల చైతన్య గౌడ్ మాట్లాడుతూ.. టైగర్స్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు గత కొంతకాలంగా కరాటే, కుంగ్ ఫూలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇలాంటి విద్యను నేర్చుకోవడం వల్ల మహిళలు, బాలికలు ఎవరిపై ఆధారపడకుండా సెల్ఫ్ ప్రొటెక్ట్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. బాలికల ఆత్మరక్షణకు కరాటే, కుంగ్ ఫూ వంటి మార్షల్ ఆర్ట్స్ విద్య ఎంతో తోడ్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కరాటే, కుంగ్ ఫూ వంటి విద్యను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మిర్యాల నరసింహరావు, టైగర్స్ కుంగ్ ఫూ అకాడమీ నిర్వాహకుడు ఎర్ర మహేష్, స్కూల్ హెచ్ఎం నారాయణ, ఇన్స్ట్రక్టర్ సాయినాథ్, రామ్మోహన్, స్కూల్ టీచర్లు తదితరులు ఉన్నారు.

# జన్మదిన వేడుకలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత భర్త చెవుగోని శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ పట్టణానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు గోసంగి ధనశేఖర్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు..

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
11 జనవరి
2025





## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

### మారనున్న మెట్రో ముఖచిత్రం



హైదరాబాద్,జనవరి 10 : గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్‌ను అనుసంధానం చేస్తూ 36 వరకు రోడ్డు మార్గాలు, నాలుగు చోట్ల రైలు మార్గాలు ఉన్నాయి. రోడ్డు, రైలు మార్గాలతో పాటు మెట్రో మార్గం కలిస్తే భవిష్యత్ ప్రజా రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండే అవకాశాలున్నాయి. ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర హైదరాబాద్ వైపు రెండు మెట్రో కారిడార్లు, దక్షిణ హైదరాబాద్ వైపు మరో కారిడార్‌కు డీపీఆర్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్రోరైలు సౌకర్యం ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలోని జేబీఎస్ నుంచి ఎంబీజీఎస్ మార్గంలో 11 కిలోమీటర్లు ప్రస్తుతం నగరవాసులకు అందుబాటులో ఉంది. రెండో దశలో చేపట్టబోయే జేబీఎస-శామీర్‌పేట (22 కి.మీ), ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), చాంద్రాయణ గుట్ట నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ టౌన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోపలి వరకు (35 కి.మీ), అదేవిధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు (40 కి.మీ).. ఇలా మొత్తం 115 కిలోమీటర్ల మెట్రో మార్గం ఉత్తర దిక్కున ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు నుంచి దక్షిణ దిక్కున ఉన్న ఫోర్త్ సిటీతో అనుసంధానం అవుతుంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు ఉత్తరాన ఉన్న శామీర్‌పేట నుంచి సికింద్రాబాద్, ముషీరాబాద్, ఎంజీబీఎస్, చార్మినార్ మీదుగా చాంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుంచి ఫోర్త్ సిటీ వరకు మెగా మెట్రో కారిడార్ అవతరించనుంది. హైదరాబాద్ మహానగరంలో ఉత్తర-దక్షిణ దిక్కులను కలిపే మెగా మెట్రో కారిడార్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్ స్టేషన్‌లు, ఎంఎంటీఎస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగించే సికింద్రాబాద్, ఫలక్‌నుమా, బుద్వేల్, శంషాబాద్, అల్వాల్, బొల్లారం వంటి రైల్వే స్టేషన్‌లతో అనుసంధానం అవుతుంది. ఇక అత్యంత కీలకమైంది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమానాల నెట్‌వర్క్ కలిగిన విమానాశ్రయంతో కూడా ఈ మెట్రో కారిడార్ కలిస్తే అన్ని రకాల ప్రజా రవాణా వ్యవస్థలు ఒకే మార్గంలో ఉండనున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న ప్రాంతాలను కలపడమే కాకుండా నివాస, వ్యాపార వాణిజ్య కేంద్రాలను, ఔటర్ రింగు రోడ్డు ఇంటర్‌చేంజ్ కేంద్రాలను కలిపేలా మెగా మెట్రో మార్గం అందుబాటుకి వస్తే హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణా వ్యవస్థ ముఖ చిత్రం సమూలంగా మారిపోనుంది.

## ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి కెటిఆర్

### ఫార్ములా-ఈ కార్ రేస్ కేసుపై చర్చలు

సిద్దిపేట,జనవరి 10 : ఫార్ములా-ఈ కార్ రేస్ కేసు నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ కావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. శుక్రవారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కేటీఆర్ భేటీ అయ్యారు. మాజీ మంత్రితోపాటు బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, బాల్క సుమన్, పాడి కౌశిక్ రెడ్డి సైతం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన ఏసీబీ విచారణకు సంబంధించిన పలు అంశాలను కేసీఆర్ దృష్టికి కేటీఆర్ తీసుకు వచ్చారు. ఏసీబీ విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలు, తాను చెప్పిన సమాధానాలను పూసగుచ్చినట్లు వివరించారు. అలాగే ఈనెల 16న ఈడీ విచారణకు హాజరుకావాల్సి ఉందని పార్టీ అధినేతకు కేటీఆర్ తెలిపారు. దీంతో ఈనెల 16న ఈడీ విచారణను ఎలా ఎదుర్కొవాలనే అంశంపై కేటీఆర్‌కు ఆయన దిశానిర్దేశర చేశారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన సమావేశంలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు, కేసులతోపాటు పార్టీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపైనా నేతలకు కేసీఆర్ సూచనలు చేశారు.

## హరీష్ అరెస్ట్ విషయంలో హైకోర్టు ఆదేశం

### మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు

హైదరాబాద్,జనవరి 10 : ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును అరెస్టు చేయవద్దన్న మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టును పొడిగించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి గాదగోని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసుపై తాజాగా హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని చక్రధర్ గౌడ్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు

హరీశ్‌రావును అరెస్టు చేయవద్దనే ఉత్తర్వులను పొడిగించింది. హరీశ్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని, తనపై బెదిరింపులకు పాల్పడ్డారని గత నెల 1వ తేదీన సిద్దిపేటకు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నేత గాదగోని చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని హరీశ్‌రావు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. హరీశ్‌రావు పిటిషన్‌పై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఆయన్ను అరెస్టు చేయరాదని పోలీసులను ఆదేశించింది. హరీశ్‌రావుపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోరాదని కూడా పంజాగుట్ట పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. హరీశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీచేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆయనను ఆదేశించింది.

## పోలీసులకు సంక్రాంతి కానుక

### 187మందికి ఎస్ఐలుగా ప్రమోషన్

హైదరాబాద్,జనవరి 10 : కానిస్టేబుల్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక ప్రకటించింది. 1989, 1990 బ్యాచ్ లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్స్‌కు ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది. హైదరాబాద్ రీజియన్లోని 187 ఏఎస్‌లకు ఎస్ఐ గా ప్రమోషన్ కల్పించింది. ఈ మేరకు డిజిపి జితేందర్‌ఆదేశాలతో ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేసిన రోజునే ప్రమోషన్స్ ఇవ్వడంతో సిబ్బందిలో ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పోలీస్ డిపార్ట్ మెంట్‌ను పెద్దగా పట్టించుకోలేదు. కానిస్టేబుళ్ల ప్రమోషన్స్ ను నిర్లక్ష్యం చేసింది. కోర్టుల్లో కేసులున్నాయంటూ ప్రమోషన్లు ఆపేసింది. ఇతర డిపార్టమెంట్లలో తమతో పాటు జాయిన్ వారు పెద్ద పొజిషన్‌లో ఉండగా.. తాము మాత్రం ఎక్కడికక్కడే మిగిలిపోవాల్సివచ్చిందని కానిస్టేబుల్స్ బాధ పడేవారు. ఈ క్రమంలో 187 మందికి ప్రమోషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

# చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు

**కాలుష్య కారక వాహనాలకు అవుటర్ రింగ్‌రోడ్డు**

**స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు**

**వారు క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు**

**విద్యార్థులకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచాం**

**సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్,జనవరి 10 : హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, చంద్రమండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్యకారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవారంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.



## పిల్లల పరేడ్‌తో సీఎం సోదరుడికి స్వాగతం

### వైరల్‌గా మారిన వీడియో... నెటిజన్ల ఆగ్రహం

వికారాబాద్, జనవరి 10 : ఆయన ఎంపీ కాదు, ఎమ్మెల్యే కాదు.. అంతకంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ కాదు.. చివరకు సర్పంచ్ కాదు, కార్పొరేటర్ కాదు, కనీసం వార్డ్ మెంబర్ కాదు.. కానీ ఆయనకు పోలీస్ కాన్వాయ్, స్కూల్ పిల్లలతో పరేడ్, చివరికి వికారాబాద్ కలెక్టర్ బాడీగార్డ్ అయ్యాడు. అందరికీ ఆయన సీఎం అన్న.. అయితే ఆ జిల్లాలో మాత్రం ఆయనే సీఎం అనడానికి ఈ వీడియోనే సాక్ష్యం. మరి ఆయన ఎవరో తెలుసా.. సాక్షాత్తు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో ఓ అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేసేందుకు తిరుపతి రెడ్డి భారీ కాన్వాయ్‌తో వచ్చాడు. ఊరి బయటనే ఆయన కాన్వాయ్ ఆగిపోయింది. ఎండలో బడి పిల్లలు ఆయనకు పరేడ్‌తో స్వాగతం పలికారు. ఇక ఏ హోదా లేని తిరుపతి రెడ్డి పక్కనే వికారాబాద్ కలెక్టర్ ఓ సామాన్యుడిలా ఉండిపోయారు. ఇక స్థానిక నాయకులు వంగి వంగి దండాలు పెట్టడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. వీటన్నింటినీ ఎంజాయ్ చేస్తూ తిరుపతి రెడ్డి ఓ ముఖ్యమంత్రి అన్నలా కాకుండా.. తానే ముఖ్యమంత్రిలా ఫీలైపోయారు. తెలంగాణ సీఎం పేరు అందరూ మర్చిపోయేది ఇందుకే అన్న విషయం సీఎం తెలుసుకోవాలి అని సోషల్ మీడియాలో సైటెర్లు వేస్తున్నారు. కుటుంబ పాలన అన్నోడు.. ఈ వీడియో చూడాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకొన్ని రోజులైతే తెలంగాణ సీఎం ఎవరనే ప్రశ్నకు పిల్లలు అనుముల తిరుపతి రెడ్డి తమ్ముడు అనే సమాధానం రాసిన ఉపాధ్యాయులు మార్కులు వేయాల్సిందే అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.

## తెలంగాణకు ఎంత మంది సీఎంలు...?

### ట్వీటర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్‌కు సెటైర్లు

హైదరాబాద్, జనవరి 10 : తెలంగాణకు ఎంత మంది సీఎంలు ఉన్నారో కాంగ్రెస్ పార్టీ గానీ, రేవంత్‌రెడ్డి గానీ ప్రజలకు చెప్పాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఒక ముఖ్యమంత్రిని ఎన్నుకుంటే.. ఇంకో అర డజన్ మంది ఫ్రీగా వచ్చారు..! ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టం అని కేటీఆర్ పేర్కొన్నారు. 1ప్లస్6 ఆఫర్ సీఎం వ్యవస్థని స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడు చూడలేదెమో అని కేటీఆర్ సెటైర్లు వేశారు. వికారాబాద్ సీఎం తిరుపతి రెడ్డికి ఇవే నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా పాలన కాబట్టి ప్రజలకి మీ అనుముల సీఎంలలో ఎవరు కావాలో ఎంచుకునే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచన చేశారు. సీఎం ఎంపిక కోసం ఐవీఆర్ఎస్ పద్ధతి పెడితే బాగుంటుందేమో చూడండి అని రేవంత్ రెడ్డికి ఒక చిన్న విన్నపం చేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## గోషామహల్‌లో చాక్నావాడికి నాలా కుంగుబాటు

### దిగబడిపోయిన భారీ క్రషర్ వాహనం

హైదరాబాద్,జనవరి 10 : హైదరాబాద్ నగరంలోని గోషామహల్ ప్రాంతంలో మరోమారు నాలు కుంగి అందులో భారీ వాహనం పడిపోయింది. ఈ ప్రాంతంలో వరుసగా రోడ్డు కుంగుబాటుకు గురవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో నడిచి వెళ్లాలంటేనే ప్రజలు వణికిపోయే పరిస్థితి.. ఎక్కడ రోడ్డు కుంగుబాటుకు గురవుతుందో.. ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయపడిపోతున్నారు. తాజాగా శుక్రవారం కూడా భారీ శబ్దంతో రోడ్డు కుంగిపోయింది. దీంతో ప్రజలు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. గోషామహల్‌లో చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురైంది. దారుసలామ్ రోడ్డు నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా కుంగింది. గతంలో కుంగిన నాలా పనులు కొనసాగుతుండగా ప్రక్కనే ఉన్న మరో నాలా కుంగుబాటుకు గురైంది. ఈ సమయంలో నాలాపై ఉన్న క్రషర్ లారీ అందులో పడిపోయింది. దాదాపు పది అడుగుల లోతులో భారీ ట్రక్కు దిగబడిపోయింది. అయితే ట్రక్కులో ఉన్న లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికే చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురవడం ఇది మూడో సారిగా చెప్పుకోవచ్చు. అయితే ప్రతీసారి ఇలా నాలా కుంగుబాటుకు గురవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతిపురాతనమైన నాలా కావడంతో కుంగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. నాలా మొత్తాన్ని పునరుద్దరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ప్రతీసారి నాలా కుంగడంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని చెబుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాలా పునరుద్దరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా గత ఏడాది అక్టోబర్‌లో చాక్నివాడికి వెళ్లే మార్గంలో భారీగా రోడ్డు కుంగింది. ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అంతుకు ముందు 2022లో కూడా ఇదే ప్రాంతంలో నాలా కుంగింది. భారీ శబ్దంతో నాలా కుంగడంతో భూకంపం వచ్చిందేమో అని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో పదుల సంఖ్యలో వాహనాలు అందులో పడిపోయాయి. అలాగే సంత జరుగుతుండటంతో కూరగాయల బండ్లు కూడా గుంతలో పడిపోయాయి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
11 జనవరి
2025





# మరుభూమిలా లాస్‌ఏంజిల్స్ నగరం

**కాలి బూడిదైన పదివేల ఆవాసాలు**

**సందెట్లో సడేమియాలా లూటర్లు 20మంది అరెస్ట్**

**అగ్నికి ఆహుతైన అతిపెద్ద బన్నీ మ్యూజియం**



లాస్ ఏంజిల్స్, జనవరి 10 : ఒకప్పుడు సంపదతో తులతూగిన లాస్ ఏంజెలెస్ నగరం నేడు మరుభూమిని తలపిస్తోంది. అక్కడ ధనవంతులు, హాలీవుడ్ స్టార్లు వదిలేసి వెళ్లిపోయిన ఇళ్లల్లో విలువైన వస్తువులను దొంగలు దోచుకుంటున్నారు. తాజాగా అక్కడి షరీఫ్ డిపార్ట్‌మెంట్ 20మంది లూటర్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. ఎవరైనా వదిలేసిన ఆస్తుల జోలికివస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సంక్షోభ సమయంలో ప్రజలను దోచుకునేవారు సిగ్గుపడాలని కౌంటీ సూపర్‌వైజర్ కాథరిన్ బెర్జర్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. అందుకే షరీఫ్ డిపార్ట్‌మెంట్ గస్తీలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతాన్ని కార్చిచ్చు పూర్తిగా దగ్ధం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్దదైన బన్నీ మ్యూజియం ఈ కార్చిచ్చులో పూర్తిగా దగ్ధమైంది. ఇక్కడే అతిపెద్ద బన్నీ కలెక్షన్ ఉన్నట్లు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో గతంలో స్థానం సంపాదించింది. దాదాపు 46,000 కుందేళ్ల రూపంలో ఉన్న వస్తువులు మంటల్లో కాలిపోయాయి. ఈ విషయాన్ని ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఇక ఆల్టడెనా ప్రాంతంలో నేడు 83 సంవత్సరాల వృద్ధుడు ఈ కార్చిచ్చులో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య ఆరుకు

చేరింది. మొత్తం 9,000 నిర్మాణాలు కాలిబూడిదయ్యాయి. ఒక్క పాలిసాడ్స్‌లోనే 5,300 నిర్మాణాలు దగ్ధమయ్యాయి. ఉడ్‌లాండ్ హిల్స్‌లో ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కెన్నిత్ కార్చిచ్చును అంటించినట్లు అనుమానించడంతో భద్రతా దళాలు అతన్ని అదుపులోకి తీసుకొన్నాయి. పాలిసాడ్స్‌లో దాదాపు 20 వేల ఎకరాలు, ఈటొన్గ్ ÷ర్ 13,600 ఎకరాలు, కెన్నెత్గ్ ÷ర్, 791 ఎకరాలు, సన్‌సెట్గ్ ÷ర్ 60 ఎకరాలు, హురస్ట్గ ÷ర్ 855 ఎకరాలను దహించేశాయి. ఇప్పటికే 1.80 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కాలిఫోర్నియా చరిత్రలోనే అత్యంత భారీ నష్టం చేసిన కార్చిచ్చు ఇదే. ఇప్పటివరకు అక్యూవెదర్ అంచనాల ప్రకారం నష్టం 150 బిలియన్ డాలర్లు (సుమారు రూ.12లక్షల కోట్లు)గా ఉ ంటుందని అంచనా వేసింది. కేవలం 24 గంటల్లోనే ఈ అంచనాలు మూడింతలు పెరగడం గమనార్హం. అమెరికాలోనే అత్యంత ఖరీదైన గృహాలు ఇక్కడ ఉ ండటమే ఇందుకు కారణమని ఆ సంస్థ ప్రధాన వాతావరణ శాస్త్రవేత్త జోనాథన్ పోర్టర్ తెలిపారు. తీవ్రమైన పెనుగాలుల కారణంగా మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. అమెరికా బీమా రంగం కూడా ఈ కార్చిచ్చు దెబ్బకు కదేలయ్యే పరిస్థితి నెలకొంది. జేపీ మోర్గాన్, మార్నింగ్ స్టార్ అంచనాల ప్రకారం 20 బిలియన్ డాలర్ల వరకు బీమా సంస్థలకు నష్టం రావచ్చని పేర్కొంది.

కాలిఫోర్నియాలోని అతిపెద్ద బీమా సంస్థ స్టేట్ ఫామ్ కొన్ని నెలల కిందటే పాలిసాడ్స్‌లోని కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లకు కార్చిచ్చు ముప్పు ఉందని గ్రహించి పాలసీలు ఇవ్వడం మానేసింది. ఆర్థిక వైఫల్యాలను నుంచి కాపాడుకోవడానికే ఇలా చేసినట్లు పేర్కొంది. తాజాగా ఇప్పుడు అదే ప్రాంతంలో కార్చిచ్చు దాదాపు 5,600 ఇళ్లను కాల్చేసింది. గత మూడేళ్లలో చాలా బీమా సంస్థలు ఈ ప్రాంతాల్లో కవరేజీని తగ్గించేశాయి. మరోవైపు దక్షిణ కాలిఫోర్నియాలో కార్చిచ్చు బాధిత ప్రాంతాల్లో ఆరు నెలల పాటు ప్రభుత్వం ఖర్చులు భరిస్తుందని అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. శిథిలాల తొలగింపు వంటి చర్యల్లో సాయం చేస్తామన్నారు. ఓ పక్క వేల మంది అగ్నిమాపక సిబ్బంది అక్కడ మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నా.. గాలుల కారణంగా వ్యాప్తి తీవ్రంగానే ఉంటోంది. తరచూ తక్కువ వాటర్‌ప్రెజర్ కారణంగా నీటిని చిమ్మడంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఫైర్ హైడ్రాంట్స్‌లో కూడా నీరు వెంటనే ఖాళీ అవుతుండటం ఇక్కడి సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచింది.

# రాజకీయాల్లో డబ్బుల ప్రమేయం ఎల్లవేళలా పనిచేయదు

**నిఖిల్ కామత్ ప్రశ్నలకు మోడీ సందేశాత్మక సమాధానం**



న్యూఢిల్లీ,జనవరి 10 : పాలనా వ్యవహారాల్లో నిత్యం తలమునకలై ఉండే ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో అతిథిగా విచ్చేశారు. ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన పూర్తి వీడియోను తాజాగా విడుదల చేశారు. ఇందులో నిఖిల్ అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెబుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రాజకీయాల్లోకి రావాలంటే భారీగా డబ్బులు అవసరమా? అని అడగ్గా.. మోదీ తాను చిన్నతనంలో స్వయంగా చూసి తెలుసుకున్న ఓ విషయాన్ని చెప్పారు. డబ్బులే ఎల్లవేళలా ప్రభావితంచేయవని అన్నారు. ప్రజలు కూడా మంచి వ్యక్తి కోసం అన్వేషిస్తుంటారని అన్నారు. రాజకీయాల్లోకి వస్తారా అని యువతను అడిగితే అందుకు చాలా డబ్బులు ఉండాలి అని అంటున్నారు. సాధారణంగా ఇండస్ట్రీలో మేం స్టార్టప్ పెట్టాలంటే మా స్నేహితులనో, కుటుంబసభ్యులనో డబ్బులు అడుగుతాం. మరి రాజకీయాల్లో ఎలా?' అని నిఖిల్ కామత్ ప్రధానిని అడిగారు. ప్రధాని బదులిస్తూ.. 'మా ఊర్లో ఓ డాక్టర్ ఉండేవారు. ఆయన మంచి కంటి వైద్య నిపుణుడు. తన దగ్గరకు వచ్చే వారిని ఎంతో ప్రేమగా, జాగ్రత్తగా చూసుకునేవారు. మంచి వక్త కూడా. ఓసారి ఆయన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నారు. అప్పుడు నేను బాలసేనలో పనిచేస్తున్నా. ఆ వైద్యుడి వద్ద డబ్బులు లేకపోవడంతో తనకు తెలిసిన వారందరి దగ్గరకు వెళ్లి రూపాయి రూపాయి విరాళం తీసుకున్నారు. ఆ డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేశారు. కేవలం రూ.250 మాత్రమే ఖర్చు చేశారు. అయినప్పటికీ ఎన్నికల్లో విజయం సాధించారు' అని మోదీ నాటి సంఘటనను వివరించారు. 'ఈ సమాజం వాస్తవాలను అంగీకరించదు అనేది నిజం కాదు. మనకు ఓపిక, అంకితభావం ఉండాలి. ఓట్ల కోసం ఏదైనా చేస్తామనుకునే కాంట్రాక్ట్ విధానాన్ని వదులు కోవాలి. అలాంటి వైఖరితో మీరు విజయం సాధించలేరు. ఈ ప్రజాస్వామ్య సమాజంలో ఓటరు కూడా ఓ రాజకీయ నాయకుడే. ఓటు వేసేటప్పుడు వారు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు' అని మోదీ వ్యాఖ్యానించారు.

# మీరట్ జిల్లాలో దారుణం

## ఒకే కుటుంబానికి చెందిన ఐదురుగురి హత్య

మీరట్, జనవరి 10 : ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో దారుణం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు హత్యకు గురయ్యారు. భర్త, భార్య, ముగ్గురు కుమార్తెలు దారుణంగా హత్యకు గురైనట్లు పోలీసులు వెల్లడించారు. లిసారి గేట్ పోలీసు స్టేషన్ పరిధిలోని సోహెల్ గార్డెన్‌లో ఈ విషాద ఘటన జరిగింది. ఇంట్లోనే అయిదుగురి మృతదేహాలను వెలికితీశారు. భర్త మొయిన్, భార్య అస్మా.. మృతదేహాలు ఇంటి ఫ్లోర్‌పై ఉన్నాయి. ఇక ముగ్గురు కుమార్తెల మృతదేహాలు.. ఓ బెడ్‌లో దాచిపెట్టినట్లు గుర్తించారు. పిల్లల శవాలను మంచంలో దాచి పెట్టి.. వారి ఆచూకీ తెలియకుండా చేసే ప్రయత్నం జరిగినట్లు తెలుస్తోంది. మర్డర్ గురించి తెలుసుకున్న పోలీసులు.. ఫోరెన్సిక్ బృందాలు ఆ ఇంటికి చేరుకున్నారు. ఇంటిని కార్డెన్ చేసి, సాక్ష్యాధారాలను సేకరిస్తున్నారు. క్రైం సీన్‌ను చాలా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఒకేసారి అయిదుగురు కుటుంబసభ్యుల్ని చంపడం వెనుక ఉన్న మిస్టరీని ఛేధించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద ఘటనతో స్థానిక ప్రజలు షాక్‌లోకి వెళ్లారు. చాలా శాంతియుతంగా ఉండే ప్రాంతంలో ఇలాంటి హేయమైన ఘటన ఎలా జరిగిందని భావిస్తున్నారు. మేస్త్రీగా పనిచేస్తున్న మొయిన్ కుటుంబాన్ని ఎవరు టార్గెట్ చేసి ఉ ంటారని ఆరా తీస్తున్నారు. మర్డర్‌కు చెందిన ఎటువంటి సమాచారం ఉన్నా తమతో పంచుకోవాలని పోలీసులు కోరారు.



# నెక్నాంపూర్ చెరువులో ఆక్రమణల కూల్చివేత

## అక్రమ కట్టడాలను కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్,జనవరి 10 :నగరంలోని మణికొండలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్‌లో ఆక్రమణలను కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన నాలుగు విల్లాలను నేలమట్టం చేసిన హైడ్రా సిబ్బంది.. మరికొన్ని విల్లాలను కూల్చివేయడానికి సన్నద్ధమయ్యారు. అయితే నెక్నాంపూర్ చెరువును కబ్జా చేయడంతో గతంలో రెవన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు కూల్చివేశారు. మూడు సార్లు కూల్చివేసినా మళ్లీ అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు కూల్చివేతలు సాగుతున్నాయి. అలాగే విల్లాలను నిర్మించిన బిల్డర్లపైన హైడ్రా కేసు నమోదు చేసింది. నెక్నాంపూర్ చెరువుపై అక్రమంగా నిర్మించిన దాదాపు 10కి పైగా విల్లాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. గతంలో కూల్చివేతలు చేసినప్పటికీ తిరిగి నిర్మాణాలు చేయడంపై హైడ్రా అధికారులు సీరియస్ అయ్యారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు వచ్చినటువంటి నేపథ్యంలో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా ఈరోజు కూల్చివేతలను చేపట్టింది హైడ్రా. దాదాపు నాలుగు విల్లాలను కూల్చివేసిన అధికారులు... మరో పది విల్లాలను కూల్చివేయనున్నట్లు తెలుస్తోంది. నెక్నాంపూర్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఈ నిర్మాణాలు వెలిశాయి. గతంలో టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు, రెవన్యూ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఆ తరువాత తిరిగి నిర్మాణాలు వెలిశాయి. మూడు సార్లు కూల్చివేతలు జరిగినప్పటికీ స్థానిక అధికారులను మేనేజ్ చేసుకుని అక్రమ నిర్మాణాలను చేస్తున్నారంటూ స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో నెక్నాంపూర్ చెరువులో వెలసిన అక్రమ విల్లాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం హైడ్రా కమిషన్ రంగనాథ్ అక్కడకు చేరుకుని నెక్నాంపూర్ చెరువుకు సంబంధించిన లేఅవుట్‌లను పరిశీలించారు. ఎంత మేరకు అక్రమాలు జరిగాయనేదానిపై పూర్తి వివరాలు సేకరించిన తర్వాత.. స్థానిక అధికారులు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఇటీవల కాలంలో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. నగర శివారులో ఉ న్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లపై హైడ్రా ఫోకస్ పెట్టింది. హైదరాబాద్ శివారు నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వాటిపై యాక్షన్ తీసుకోవాలని ఇప్పటికే హైడ్రా అధికారులకు హైడ్రా చీఫ్ కీలక ఆదేశాలు చేశారు. అందులో భాగంగానే మణికొండ నెక్నాంపూర్ చెరువులో వెలసిన అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది.

# చలికి వణుకుతున్న ఉత్తరాది రాష్ట్రాలు

**ఉదయం వేళల్లో ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేని స్థితి**

**వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు**



న్యూఢిల్లీ, జనవరి 10 : చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు యూపీ, పంజాబ్, జార?ండ్, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో పొగమంచు కారణంగా ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై అరడజనుకుపైగా వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఫలితంగా దృశ్యమానత దారుణంగా పడిపోయింది. కొన్ని ఏరియాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. ఈ కారణంగా ముందు వెళ్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. ఫలితంగా ఇవాళ ఉదయం ఢిల్లీ లఖ్‌నవూ జాతీయ రహదారిపై ఆరుకుపైగా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆ కార్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ఆ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రంగంలోకి దిగిన అధికారులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# విశాఖ వందేభారత్‌కు అదనంగా నాలుగు కోచ్‌లు

## సంక్రాంతి రద్దీ దృష్ట్యా రైల్వేశాఖ నిర్ణయం



హైదరాబాద్,జనవరి10 : ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ-సికింద్రాబాద్-విశాఖ మధ్య రాకపోకలు సాగిస్తోన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కు అదనంగా కోచ్‌లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 16 కోచ్‌లతో నడుస్తోన్న విశాఖ-సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో అదనంగా మరో 4 కోచ్‌లను జత చేసింది. అదనపు కోచ్‌లు జనవరి 11 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. మరో 4 కోచ్‌లు పెంచడం ద్వారా ప్రస్తుతం 1,128గా ఉన్న సీటింగ్ కెపాసిటీ 1,414కి చేరనుంది. నాలుగు కోచ్‌లు అదనంగా జత చేశాక ఛైర్‌కార్ బోగీల సంఖ్య 14 నుంచి 18కి పెరిగింది. సీటింగ్ కెపాసిటీ 1,024 నుంచి 1,336కు చేరుకుంది. ప్రస్తుతం ఉన్న రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీల సంఖ్యలో ఎలాంటి మార్పు చేయలేదు. ఈ రెండు బోగీల్లో 104 మంది ప్రయాణం చేయొచ్చు. దీంతో మొత్తం సీటింగ్ కెపాసిటీ 1,414కి చేరినట్లు అయింది.

# దేశ నిర్మాణమే మా లక్ష్యం

## చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

న్యూఢిల్లీ, జనవరి 10 : ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది. ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం 11
జనవరి 2025





# ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన

## జడేజా ఔట్.. షమీ రీఎంట్రీ!




తీవ్ర బాధను మిగిల్చిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ పరాభవం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న టీమిండియా మరో సవాల్‌కు సిద్ధమైంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ముందుగా ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్ జనవరి 22 నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 6 నుంచి మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగనుంది. ఈ మెగా టోర్నీకి ముందు ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌ను టీమిండియా సన్నాహకంగా వాడుకోనుంది. ఈ మూడు వన్డేల సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీకీ మరో రెండు రోజుల్లో సెలెక్టర్లు జట్టును ప్రకటించే అవకాశముంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడిన జట్టునే దాదాపుగా ఛాంపియన్స్ ట్రోఫీకి కొనసాగించే అవకాశం ఉంది. అయితే ఈ టోర్నీలో ఎవరిని ఆడించాలి? ఎవరిని పక్కనపెట్టాలనేది సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతున్న సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొనసాగించాలా..కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలా? వన్డే వరల్డ్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ పూర్తి ఫిట్‌నెస్ అందుకున్నాడా? కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో వికెట్ కీపర్‌గా ఎవరికి అవకాశం దక్కనుంది? సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తుది జట్టులో ఉంటాడా? అనేవి మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా మారాయి. టీ20 ప్రపంచకప్ 2024 విజయం తర్వాత పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆఖరి ఛాన్స్‌గా ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగించే అవకాశం ఉంది. వన్డే ఫార్మాట్‌లో వారికి ఉన్న రికార్డులు, అనుభవం దృష్ట్యా ఇద్దరిపై ఎలాంటి చర్యలు ఉండవని, ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగుతారని ఇప్పటికే బోర్డు వర్గాలు తెలిపాయి. రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగనుండగా.. అతనికి జతగా జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్న స్టార్ పేసర్ షమీ.. ఈ వన్డే సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న షమీ ఫిట్‌నెస్‌ను దగ్గర్నుంచి సమీక్షిస్తున్న బీసీసీఐ మెడికల్ టీమ్.. షమీకి క్లీన్‌చిట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే షమీ భారత జట్టులోకి రానున్నాడు. వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్‌ను కొనసాగిస్తారా? కేఎల్ రాహుల్‌ను తీసుకుంటారా? అనేది మిలియన్ డాలర్ల పశ్నగా మారింది. రాహుల్ ఆట గొప్పగా లేకున్నా.. మరి చెత్త ప్రదర్శనైతే చేయలేదు. పంత్ కూడా వన్డేల్లో గొప్పగా రాణించింది లేదు. బీజీటీ ప్రదర్శన నేపథ్యంలో రిషభ్ పంత్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఇక సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ జడేజా బ్యాటింగ్ వన్డేల్లో అంత గొప్పగా ఏం లేదు. అతని స్థానంలో అక్షర్ పటేల్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. కుల్దీప్ యాదవ్ ఫిట్‌గా లేకుంటే వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కుతుంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పేరును కూడా పరిశీలించవచ్చు. ఆసీస్ పర్యటనలో అదరగొట్టిన తెలుగు తేజం నితీశ్‌కుమార్‌రెడ్డికి కూడా వన్డే సిరీస్‌లో చోటు దక్కే ఛాన్స్ ఉంది. సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల కోటాలో హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా అతని తీసుకోవచ్చు. జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్ నుంచి రెస్ట్ ఇవ్వనున్నారు. సిరాజ్, ప్రసిధ్ కృష్ణలను కొనసాగించే అవకాశం ఉంది.

### ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడే భారత జట్టు(అంచనా)

రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్/కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, నితీష్‌కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్/ వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్/కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్.



# వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు

### టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం
### మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యం

వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు కొనసాగుతోంది. సొంతగడ్డపై ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని భారత జట్టు శుభారంభం చేసింది. శుక్రవారం రాజ్‌కోట్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం సాధించింది. ఈ గెలపుతో మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. టీమిండియా ఓపెనర్ ప్రతీకా రావల్(96 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 83), తేజల్ హసబ్నిస్(46 బంతుల్లో 9 ఫోర్లతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ గబీ లూయిస్(129 బంతుల్లో 15 ఫోర్లతో 92) తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. లీహ్ పాల్(73 బంతుల్లో 7 ఫోర్లతో 59) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో ప్రియా మిశ్రా(2/56) రెండు వికెట్లు తీయగా.. టిటస్ సధు, సయలి, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం భారత మహిళల జట్టు 34.3 ఓవర్లలోనే 4 వికెట్లకు 241 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ స్మృతి మంధాన(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 41) శుభారంభం అందించింది. ఐర్లాండ్ బౌలర్లలో అర్లెనే కెల్లీ ఓ వికెట్ తీయగా.. మాగ్యూరీ మూడు వికెట్లు పడగొట్టింది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఆదివారం జరగనుంది. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం సొంతగడ్డపై న్యూజిలాండ్, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లను గెలుచుకుని జోరు మీదున్న భారత మహిళల జట్టు.. హ్యాట్రిక్ సిరీస్ విజయంపై కన్నేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి భారత్‌లో జరగాల్సి ఉన్న మహిళల వన్డే వరల్డ్‌కప్ ముందు ఈ సిరీస్‌లను టీమిండియా సన్నాహకంగా వాడుకోనుంది. ఈ సిరీస్ నుంచి రెగ్యులర్ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. దాంతో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన జట్టును నడిపిస్తోంది.

# ప్యాట్‌కమిన్స్ అత్యుత్తమ కెప్టెన్

### టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్‌కమిన్స్‌పై టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ తరం అత్యుత్తమ కెప్టెన్ అని కొనియాడాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కంటే కూడా కమిన్స్ మెరుగైన సారథని పరోక్షంగా అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియాతో ఇటీవల ముగిసిన ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. 10 ఏళ్ల తర్వాత టీమిండియా 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆసీస్‌కు కోల్పోయింది. అంతకుముందు సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లోనూ టీమిండియా క్లీన్ స్వీప్ అయ్యింది. ఈ పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. దాంతో కెప్టెన్ రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు 2021లో ఆసీస్ సారథ్య బాధ్యతలు చేపట్టిన కమిన్స్.. డబ్ల్యూటీసీ 2023, వన్డే ప్రపంచకప్ 2023, యాషెస్ సిరీస్, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ టైటిళ్లను అందించాడు. ఈ క్రమంలోనే అతని సారథ్యంపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. దినేశ్ కార్తీక్‌కు కూడా కమిన్స్ సారథ్యాన్ని కొనియాడాడు. 'నా అభిప్రాయం ప్రకారం ప్రస్తుత సమయంలో ప్యాట్ కమిన్స్ అత్యుత్తమ కెప్టెన్. మంచి దూకుడైన ఆటగాడు. అయితే తన దూకుడును మాటల్లో.. తిట్లలో కాకుండా ఆటలో చూపిస్తున్నాడు. తనదైన శైలిలో పోస్ట్ మ్యాచ్, ప్రీ మ్యాచ్ ప్రజెంటేషన్స్‌లో మీడియాను హ్యాండిల్ చేస్తున్నాడు. జట్టును అద్భుతంగా నడిపించే సత్తా అతనికి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోనే కమిన్స్ నెంబర్ వన్ కెప్టెన్.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ప్యాట్ కమిన్స్ ఆల్‌రౌండ్ షో కనబర్చాడు. బౌలర్‌గా 25 వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లోనూ విలువైన పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా డబ్ల్యూటీసీ చరిత్రలోనే 200 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. శ్రీలంకతో జరిగే ఆస్ట్రేలియా అప్‌కమింగ్ రెండు టెస్ట్‌ల సిరీస్‌కు కమిన్స్ దూరమయ్యాడు. ఇటీవలే తండ్రైన కమిన్స్ పెటర్నిటీ లీవ్ తీసుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా అతను దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చీలమండ గాయంతో కమిన్స్ బాధపడుతున్నట్లు వార్తలు వచ్చాయి.






# యువరాజ్ కెరీర్ ముగియడానికి విరాటే కారణం

### టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప

విరాట్ కోహ్లీ కారణంగానే యువరాజ్ సింగ్ కెరీర్ నాశనమైందంటూ టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప కీలక వ్యాఖ్యలు చేశాడు. యువరాజ్ సింగ్ కెరీర్‌పై సారథిగా విరాట్ వ్యవహరించిన తీరును ఆయన తాజాగా వివరించాడు. క్యాన్సర్‌ను జయించి 2017లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి కమ్‌బ్యాక్ ఇచ్చిన సమయంలో యూవీకి కోహ్లీ సపోర్ట్ చేయలేదని గుర్తు చేసుకున్నాడు. "కోహ్లీ కెప్టెన్సీ స్టైల్ మిగతా వారికంటే డిఫరెంట్‌గా ఉంటుంది. అందరూ తన ప్రమాణాలను చేరుకోవాలని ఆశిస్తుంటాడు. అది క్రికెటైనా, ఫిట్‌నెస్, ఏదైనా సరే అవే స్టాండర్డ్స్ పాటించాలని కోరుకుంటాడు. కెప్టెన్స్?లో రెండు రకాలు ఉంటారు. ఈ ప్రమాణాలు అవసరమని బలంగా చెప్పే టైప్ ఒకరైతే, తనకు కావాల్సినవి ఏంటో చూసి వాటిని బయటకు తెచ్చే వారు మరొకరు. ఈ ఇద్దరూ తమకు తగ్గట్లుగా ఫలితాలను సాధిస్తారు. అయితే, పర్సనల్?గానూ వీటి ఎఫెక్ట్ వేరుగానే ఉంటుంది. ఒకరికి అత్యంత విలువ దక్కితే, మరొకరిని మాత్రం అందరూ పక్కన పెట్టేస్తారు. కెప్టెన్సీని కూడా ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండాలని కోరుకొనే రకం విరాట్. ఇందుకు యువరాజ్ కెరీర్ ఉదాహరణ. టీమ్‌ఇండియాకు రెండు వరల్డ్ కప్‌లు అందించిన యూవీ క్యాన్సర్‌ను జయించి అంతర్జాతీయ క్రికెట్‌లోకి 2017లో కమ్?బ్యాక్ ఇచ్చాడు. అయితే అప్పుడు విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నాడు. యువీ ఫిట్‌నెస్ కూడా బాగానే ఉంది. అయితే కోహ్లీ మాత్రం తన ప్రమాణాలకు తగ్గట్టుగా మారాలంటూ యువరాజ్‌పై ప్రెజర్ పెట్టేవాడు. వీటి గురించి నాకు ఎవరూ ప్రత్యేకంగా చెప్పలేదు. నేను గమనించిన అంశాలను మాత్రమే ఇప్పుడు పంచుకుంటున్నాను. యువీ లంగ్ కెపాసిటీ తక్కువగా ఉంటుంది. అటువంటప్పుడు ఫిట్‌నెస్ స్థాయిని తెలిపే పాయింట్స్‌లో (పాయింట్లు) మార్పులు చేయాలి. అప్పుడే ఆ పాయింట్లలో రెండింటిని తగ్గించాలంటూ యువీ రిక్వెస్ట్ చేసినా కూడా అందుకు ఒప్పుకోలేదు. ఆ టెస్టును యువరాజ్ కంప్లీట్ చేశాడు. లేకపోతే జట్టులోకి తీసుకోరనేది యువీ ఆందోళన. టెస్టులో పాసై టీమ్‌లోకి వచ్చాడు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో సరిగ్గా ఆడలేకపోయాడు. ఇక ఆ తర్వాతనే రిటైర్మెంట్ అనౌన్స్ చేసేందుకు రెడీ అయిపోయాడు" అని ఉతప్ప కామెంట్ చేశాడు. "నేను విరాట్ కెప్టెన్సీలో ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఎక్కువ ఆడే ఛాన్స్ రాలేదు. కానీ, కోహ్లీ నాయకత్వం గురించి నాకు బాగా తెలుసు. "నా దారికి రావాలి లేదా హైవేకి వెళ్లాలి" అనే విధంగా సాగింది తన కెప్టెన్సీ. కేవలం రిజల్ట్స్ గురించే కాకుండా పర్సనల్‌గానూ మన కో ప్లేయర్స్‌తో ఎలా ఉన్నామన్న విషయం కూడా ఇంపార్టెంటే. ఈ విషయంలో రోహిత్ అందరినీ కలుపుకొని పోయే స్వభావం కలిగిన కెప్టెన్" రాబిన్ కొనియాడాడు.

# 9 ఓవర్లలో 52 పరుగులిచ్చి 5 వికెట్లు..

## రాజస్థాన్ బ్యాట్స్‌మెన్ వెన్ను విరిచిన వరుణ్ చక్రవర్తి

విజయ్ హజారే ట్రోఫీలో భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 5 వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు. వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి రాజస్థాన్ బ్యాట్స్‌మెన్ వెన్ను విరిచాడు. తమిళనాడు తరపున వరుణ్ చక్రవర్తి 9 ఓవర్లలో 52 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. వరుణ్ చక్రవర్తి అద్భుత ప్రదర్శనతో తమిళనాడు జట్టు రాజస్థాన్‌ను 267 పరుగులకు ఆలౌట్ చేసింది. తమిళనాడు కెప్టెన్ ఆర్ సాయి కిషోర్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకోవడం సరైనదని నిరూపించాడు. అద్భుతమైన ప్రదర్శన కారణంగా, వరుణ్ చక్రవర్తి ఇంగ్లండ్‌తో జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు ఎంపిక కోసం లిస్టులోకి వచ్చాడు. ఇంగ్లండ్‌కు చెందిన ప్రమాదకరమైన జట్టు భారత పర్యటనకు వస్తోంది. జనవరి 22 నుంచి భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. జనవరి 22 నుంచి ఫిబ్రవరి 2 వరకు ఇరు దేశాల మధ్య ఈ టీ20 సిరీస్ జరగనుంది. టీ20 సిరీస్ తర్వాత రెండు దేశాల మధ్య మూడు వన్డేల సిరీస్ కూడా జరగనుంది. ఇంగ్లండ్‌తో జరిగే ఈ వైట్ బాల్ సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి తన మిస్టరీ స్పిన్ బౌలింగ్‌తో విధ్వంసం సృష్టించే ఛాన్స్ ఉంది. తమిళనాడుకు చెందిన స్పిన్ బౌలర్ వరుణ్ చక్రవర్తి 7 విధాలుగా బంతిని విసరగలడు. వీటిలో ఆఫ్‌బ్రేక్, లెగ్‌బ్రేక్, గూగ్లీ, క్యారమ్ బాల్, ఫ్లిప్పర్, టాప్‌స్పిన్, యార్కర్ ఆన్ టోస్ ఉన్నాయి. ఇప్పటి వరకు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లో వరుణ్ చక్రవర్తి 13 మ్యాచ్‌ల్లో 19 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో, అతను 70 ఐపీఎల్ మ్యాచ్‌లలో 83 వికెట్లను తన పేరిట కలిగి ఉన్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ కోసం లెగ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని కూడా భారత జట్టులో చేర్చవచ్చు అని అంటున్నారు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరుగుతుంది.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News





# స్పీడుమీదున్న నేషనల్ క్రష్ కు సడన్ బ్రేక్

సౌత్ ఇండస్ట్రీలో తన అందం, నటనతో తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ అందుకున్న హీరోయిన్ రష్మిక మందన్న. ఆమె టాలెంట్ వర్కింగ్ స్టైల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 'కిరాక్ పార్టీ'తో ప్రారంభమైన ఆమె సినీ ప్రయాణం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోకి విస్తరించింది. 'గీత గోవిందం'తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన రష్మిక, 'సరిలేరు నీకెవ్వరు' 'భీష్మ' 'పుష్ప' లాంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో తన క్రేజ్‌ను మరింత పెంచుకుంది. తాజాగా 'పుష్ప 2'తో ఏకంగా పాన్ ఇండియా రేంజ్ లో బిగ్ సక్సెస్ అందుకుంది. 'పుష్ప 2' చిత్రంతో రష్మిక మాస్ ఆడియన్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. అల్లు అర్జున్‌తో కలిసి నటించిన ఈ సినిమాలో ఆమె పాత్ర అందరినీ ఆకట్టుకుంటోంది. సాంగ్స్ లో కూడా అమ్మడు తన టాలెంట్ గ్లామర్ ను మరింత బలంగా హైలెట్ చేసింది. మొత్తానికి పాన్ ఇండియా రేంజ్‌లో తన గుర్తింపు పెంచుకుంది. ఈ సినిమా సక్సెస్ తరువాత రష్మిక పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. ఇప్పుడు రష్మిక హిందీలో సల్మాన్ ఖాన్ సరసన నటిస్తున్న 'సికందర్' అనే సినిమాతో మరో లెవెల్ కు వెళ్లే ప్రయత్నం చేస్తోంది. ప్రముఖ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, కాజల్ అగర్వాల్, ప్రతీక్ బబ్బర్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఇక పుష్ప 2 అనంతరం మరింత స్పీడ్ లో ఉన్న రష్మికకు ఇటీవల గాయం వలన సడన్ బ్రేక్ పడింది. తాజా సమాచారం ప్రకారం, రష్మిక షూటింగ్‌లో పాల్గొనడానికి ముందే జిమ్‌లో తీవ్ర గాయం అయిందట. వైద్యుల సలహా మేరకు ఆమెకు తక్షణ విశ్రాంతి అవసరమని చెబుతున్నారు. ప్రస్తుతం రష్మిక నెమ్మదిగా కోలుకుంటున్నట్లు సమాచారం. ఈ గాయం వల్ల కొంత కాలం షూటింగ్‌కు దూరమైనప్పటికీ, త్వరలోనే ఆమె తిరిగి సెట్స్‌పై అడుగుపెట్టనుంది. గత ఏడాది ఆమె గ్యాప్ లేకుండా షూటింగ్స్ లలో పాల్గొంది. ఇక ఇప్పుడు గాయంతో కొన్ని రోజుల పాటు రెస్ట్ తీసుకునే ఛాన్స్ వచ్చింది. సల్మాన్ ఖాన్, సాజిద్ నడియాద్వాల నిర్మాణ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా ఈద్ 2025కి గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. సల్మాన్ కూడా ఈ చిత్రంపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

# బులుగు సముద్రంలో ఆలియా సాహసాలు చూశారా?

కొత్త సంవత్సరం ప్రారంభం విదేశీ బికినీ బీచ్‌లు ఫుల్ గా రంగులమయం అయ్యాయి. బాలీవుడ్ అందాల భామలు బీచ్ ఇసుకల్లో హద్దులు చెరిపేసి చెలరేగారు. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్ ని వేడెక్కించాయి. జీవితం ఉన్నది ఒక్కటే.. దానిని తనివితీరా ఆస్వాధించు సోదరా! అని సదరు భామలు ఇచ్చిన స్టేట్ మెంట్ ని ప్రజలు అర్థం చేసుకున్నారు.

ఈసారి విదేశీ బీచ్ లను మరిగించిన వారి జాబితాలో ఆలియా భట్ పేరు కూడా ఉంది. పెళ్లయి ఒక బిడ్డకు మామ్ అయిన ఆలియా భట్ తనలో జోరు ఇంకా తగ్గలేదని నిరూపిస్తూ తాజాగా బీచ్ వెకేషన్ లో అడ్వెంచర్స్ చేస్తూ కనిపించింది. స్విమ్ సూట్ లో ఉన్న అలియా భట్ థాయిలాండ్ లో బీచ్ వెకేషన్ మూడ్‌ని ఎక్కడా దాచుకోలేదు. థాయ్‌లాండ్ లో అలియా భట్ కుటుంబ సమేతంగా పర్యటించింది. బీచ్ ఫోటోగ్రాఫ్స్ లో కొన్ని ఫ్రేమ్ లలో అలియా భట్ అందమైన చిరునవ్వుతో మనల్ని పలకరిస్తుంది. ఆలియా నేవీ బ్లూ స్విమ్ సూట్ ధరించి నీటిలో స్విమ్ చేసింది. అలాగే సముద్రం మధ్యలో థ్రిల్లింగ్ స్పీడ్ బోట్ రైడ్ కు వెళ్లిన ఫోటోలు వైరల్ అయ్యాయి. సోదరి షాహీన్ తో ఆమె ఆన్ పాయింట్ సెల్ఫీ నిజంగా చాలా ప్రత్యేకంగా ఆకర్షించింది.





# బాలకృష్ణతో నటించడం అదృష్టం : ప్రగ్య జైస్వాల్

'ఇందులో నా పేరు కావేరి. అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.' అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. 'బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. 'అఖండ'తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది' అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు 'డాకు మహారాజ్' విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986